



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 191 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 17 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :191 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 17 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?

### కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం

- బెంగాల్‌లో కీలక అధికారులను బదిలీ చేసిన ఈసీ
- ఈసీ నిర్ణయంపై సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం
- బీజేపీకి అనుకూలంగా ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపణ
- ఎన్ని మార్పులు చేసినా బెంగాల్‌లో ప్రభుత్వం మారదని స్పష్టం
- తన ఇంటిపై కూడా దాడి జరిగే అవకాశం ఉందని మమత వ్యాఖ్య

- మిగతా 2లో

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్..

### కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు

- రాష్టంలో పోర్టుల ప్రగతిపై చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రాన్ని ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశం
- మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పనులు వేగవంతం చేయాలని సూచన
- 2026 డిసెంబర్ నాటికి మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పూర్తికి లక్ష్యం
- ప్రతి 50 కిలోమీటర్లకు పోర్టు, ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా ప్రణాళికలు



- మిగతా 2లో

## బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీయే

- బీహార్‌లోని ఐదు రాజ్యసభ స్థానాలను గెలుచుకున్న ఎన్డీయే
- సీఎం నితీశ్ కుమార్ సహా ఐదుగురు అధికార కూటమి అభ్యర్థులు విజయం
- ఓటింగ్‌కు దూరంగా ఉన్న నలుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు
- తమ ఎమ్మెల్యేలను బీజేపీ గృహనిర్బంధం చేసిందని కాంగ్రెస్ ఆరోపణ
- ఎన్డీయే విజయానికి దోహదపడిన అసెంబ్లీలో సంఖ్యాబలం



పెన్ పవర్ డెస్క్:బీహార్‌లో జరిగిన ఐదు రాజ్యసభ స్థానాల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఐదు స్థానాల్లోనూ తమ అభ్యర్థులను గెలిపించుకుని ప్రతిపక్ష 'మహాగఠ్‌బంధన్'కు గట్టి షాక్ ఇచ్చింది. ఈ విజయంతో ఎన్డీయే కూటమి తమ సంఖ్యాబ లాన్ని మరోసారి నిరూపించుకుంది. ఎన్డీయే తరపున ముఖ్యమంత్రి, జేడీయూ జాతీయ అధ్యక్షుడు నితీశ్ కుమార్, బీజేపీ నేత నితిన్ నబిన్, కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, రాష్ట్రీయ లోక్ మోర్చా

- మిగతా 2లో



## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

- నియోజకవర్గ పరిశీలకులతో సజ్జల సమావేశం
- వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని సూచన
- కూటమి వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:గత 15 ఏళ్లుగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడిందని, ఇప్పుడు 16వ ఏడాదిలోకి అడుగుపెట్టిన తరుణంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని, అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పరిశీలకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు.ముఖ్యంగా టీడీపీ సాగిస్తున్న తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని

- మిగతా 2లో

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకిలీ వస్తువుల విక్రయాలు

- ప్రముఖ బ్రాండ్ల పేర్లు మాదిరిగా నకిలీ వస్తువులు
- నిత్యావసర వస్తువుల నుండి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నీ నకిలీలే
- వారపు సంతలలో గిరిజనులకు అంటకడుతున్న వ్యాపారులు
- చిరు వ్యాపారులకు అధిక లాభాల ఆశచూపి అమ్మకాలు జరుగుతున్న వైనం
- నామ మాత్రపు తనిఖీలు కారణంగానే నకిలీ వస్తువుల విక్రయాలకు కారణం







స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 16 :పార్వతీపురం మన్యం జిల్లాలో నకిలీ వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిత్యావసర సరుకులలో ప్రముఖ బ్రాండెడ్ వస్తువుల పేరుతో నకిలీ ఉత్పత్తులు తయారు చేసి జిల్లాలోని చిరు వ్యాపారుల ద్వారా విక్రయాలు సాగుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేర్లు మాదిరి గానే నకిలీ వస్తువుల పేర్లు చిన్న అక్షరం మార్పుతో అచ్చంగా అసలైన వస్తువుల పేర్లు లాగా ఉండటంతో అమాయకులైన గిరిజనులు, పల్లెటూరి కూలీలు ఈ నకిలీ వస్తువులను ఒరిజినల్ వస్తువులనుకుని కొనుక్కుంటూ మోసానికి గురౌతున్నారు. ఆహార పదార్థాల మొదలుకొని విత్తనాలు, మందులు, మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్ని రంగాల్లోనూ ఈ కల్తీ మాఫియా జిల్లాలో విస్తరించింది. నిత్యం వినియోగించే ప్రముఖ కంపెనీలకు చెందిన టీ పౌడర్, కాఫీ, డిటెర్జెంట్ సబ్బులు, డిటర్జేంట్ పౌడర్, స్నానపు సబ్బులు, వంటివి నకిలీ వస్తువులు

- మిగతా 2లో



## హార్మూజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ..

### డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

- హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు కలిసి రావాలన్న ట్రంప్
- పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని చైనా షరతు
- ఉద్రిక్తతలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచన

పెన్ పవర్ డెస్క్:హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. హార్ముజ్ ప్రభావంతో ఇబ్బందిపడుతున్న చైనా సహా వివిధ దేశాలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ట్రంప్ విజ్ఞప్తిపై స్పందించిన

- మిగతా 2లో

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం



- అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలను ఖండించిన మంత్రి నిమ్మల
- జగన్ ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపణ
- లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని కామెంట్
- రూ.14 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని విమర్శ
- వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చామని వ్యాఖ్య

- మిగతా 2లో



## హైదరాబాద్‌లో వర్షం.. ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం
- మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్

- మిగతా 2లో

## గుండెపోటు కథ ఆమె సృష్టే..

### వివేకా కేసులో సునీతపై అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

- వివేకా హత్య కేసులో సునీతపై ఎదురుదాడికి దిగిన అవినాశ్ రెడ్డి
- గుండెపోటు థియరీని సృష్టించిందే సునీత అని ఆరోపణ
- క్రైమ్ సీన్‌లో దొరికిన లేఖను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని విమర్శ
- ఆస్తి తగాదాలు, డాక్యుమెంట్ల దొంగతనం కోణంలో విచారణ జరపాలని డిమాండ్
- చంద్రబాబుకు లబ్ధి చేకూర్చేందుకే కేసును సాగదీస్తున్నారని ఆక్షేపణ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబుపై వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సునీత ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో అసలు విచారించాల్సిన కీలక అంశాలను పక్కనపెట్టి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం

- మిగతా 2లో

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్... అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

- ఇరాన్ అగ్రనేతలు వాడే విమానాన్ని ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్
- టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ దాడి జరిగినట్లు ప్రకటన
- ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న ఐడీఎఫ్
- టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ నగరాల్లోనూ దాడులు జరిపినట్లు వెల్లడి
- హార్ముజ్ జలసంధి విషయంలో సాయం చేయాలని నాటోపై ట్రంప్ ఒత్తిడి

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుప డింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్ర యంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం, పలు సైనిక స్థావరాలను చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది.

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# లైన్ క్లియర్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నారా లోకేశ్ ఒకరకంగా భావి నేతగా అవతరిస్తున్నారు. నారా లోకేశ్ విభిన్నశైలిని చూసిన వారికి ఎవరికైనా త్వరలోనే ఆయన కీలక పదవి అధిష్టించే అవకాశముందని అంచనా వేస్తారు. ఎవరైనా అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను ఎత్తి చూపేవారిని శత్రువులుగా చూస్తారు. వైసీపీ హాయంలో సమస్యలు చెప్పిన వాళ్లపై టీడీపీ ముద్ర వేసి వేధించారు. కానీ ఇక్కడ నారా లోకేశ్ మార్పు చూపిస్తున్నారు. సమస్యలను ప్రస్తావించడాన్ని ఓ సానుకూల విషయంగా చూసి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కోణంలో మన్యంలో సమస్యలపై జాతీయ మీడియా కథనాలు వచ్చినా.. గుంటూరులో డ్రైనేజీ సమస్య గురించి ఓ మహిళ చెప్పినా... ఉద్దేశపూర్వకంగా చేశారని తెలిసినా.. మధ్యాహ్నభోజనం అంశంపై ఓ వీడియోలో విద్యార్థుల ఆగ్రహం గురించి తెలిసినా..ఆయన చాలా పాజిటివ్ గా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.

**వైఫల్యాలను ఎత్తి చూపినా...**

సాధారణంగా అధికారంలో ఉన్నవారు తమ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని రాజకీయ శత్రువులుగా చూస్తుంటారు. కానీ, ఇప్పుడు నారా లోకేశ్ దానికి విభిన్నంగా వ్యవహరిస్తున్నారు.. తన వద్దకు వచ్చే విమర్శలను, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఆయన ఒక ఫీడ్‌బ్యాక్ గా స్వీకరిస్తున్నారు. సమస్య ఎక్కడ ఉన్నా, అది ఎవరు చెప్పినా.. దాని వెనుక రాజకీయం ఉందా లేదా అని చూడకుండా పరిష్కారం వైపే అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవునిచెరువు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని విద్యార్థులు ఆహారాన్ని చెత్తబుట్టలో పోస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై లోకేష్ స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగితే సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు, కానీ లోకేష్ మాత్రం నిస్సంకోచంగా క్షమాపణలు చెప్పారు. బిడ్డలకు నాణ్యమైన ఆహారం అందకపోవడం నా బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ వెంటనే సంబంధిత ఏజెన్సీని తొలగించి, హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయించారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పడం రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయమని కూడా అంటున్నారు.

**కూటమి పార్టీల మధ్య...**

నారా లోకేశ్ విషయంలో కూటమి పార్టీల మధ్య కూడా భిన్నాభిప్రాయాలు ఏమీ లేనట్లే కనిపిస్తుంది. నారా లోకేశ్ పర్యవేక్షణలోనే పరిపాలన నడుస్తుందని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు తెలుసు. కానీ వారు మాత్రం దానిని పాజిటివ్ గానే తీసుకుంటున్నారు. ఎటూ జరిగేది అదేనని, అత్యధిక స్థానాలతో అధికారంలో ఉన్న టీడీపీలో నాయకత్వ బాధ్యతను ఎవరికి అప్పగించాలన్నది ఆ పార్టీ నేతల ఇష్టమన్న అభిప్రాయానికి వచ్చేసినట్లు కనిపిస్తుంది. లోకేష్ అనుసరిస్తున్న ఈ సరికొత్త పంథాను జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కూడా మనస్ఫూర్తిగా ప్రశంసించారు. విమర్శలను స్వీకరించి, వాటిని పరిష్కరించే విషయంలో నారా లోకేశ్ చూపిస్తున్న పరిణతి రాజకీయాల్లో గొప్ప మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద నారా లోకేశ్ అందరి అనుమతితోనే త్వరలోనే కీలక పదవి చేపట్టే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు.

## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

- మొదటి పేజి తరువాయి

సజ్జల చెప్పారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## హోర్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ.. డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

- మొదటి పేజి తరువాయి

చైనా ఒక షరతు విధించింది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హోర్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు తాము ముందుకు వస్తామని, కానీ అంతకంటే ముందు పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు విధించింది. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ, ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచించారు. ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈ నెల చివరలో ట్రంప్ బీజింగ్ పర్యటనపై అమెరికాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. హోర్ముజ్ ప్రాంతం మీదుగా అధిక ప్రయోజనాలు పొందుతున్న దేశం చైనాయేనని ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. చైనా నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తన బీజింగ్ పర్యటనపై నిర్ణయం ఉంటుందని అన్నారు. కాగా, ట్రంప్ పిలుపును జపాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు పట్టించుకోలేదు.

## బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీయే

- మొదటి పేజి తరువాయి

చీఫ్ ఉపేంద్ర కుష్వాహా, బీజేపీ అభ్యర్థి శివేష్ రామ్ బరిలో నిలిచి విజయం సాధించారు. సోమవారం బిహార్ శాసనసభలో జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే పక్షాన 202 మంది ఎమ్మెల్యేలు ఓటు వేయగా, మహాగఠ్‌బంధన్ నుంచి కేవలం 37 మంది ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొన్నారు. మరోవైపు, ప్రతిపక్షాలకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌కు చెందిన మనోజ్ బిస్వాస్, సురేంద్ర కుష్వాహా, మనోహర్ ప్రసాద్ సింగ్, ఆర్జేడీ ఎమ్మెల్యే ఫైసల్ రెహ్మాన్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలను బీజేపీ అపహరించి గృహ నిర్బంధంలో పెట్టిందని బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ రామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా, మొదటి ప్రాధాన్యత ఓట్లతో నితీశ్ కుమార్, నితిన్ నబిన్, రామ్‌నాథ్ ఠాకూర్, ఉపేంద్ర కుష్వాహా గెలిచారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో శివేష్ రామ్ విజయం సాధించారు. మహాగఠ్‌బంధన్ అభ్యర్థి ఏ.డి. సింగ్‌కు 38 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ విజయంపై ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా స్పందిస్తూ.. సొంత ఎమ్మెల్యేలే ఓటు వేయని దుస్థితిలో ఆర్జేడీ, కాంగ్రెస్ ఉన్నాయని విమర్శించారు. ది

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్... అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

- మొదటి పేజి తరువాయి

ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా గతంలో యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకిలీ వస్తువులు విక్రయాలు

- మొదటి పేజి తరువాయి



మార్కెట్లలో అధికంగా చలామణి అవుతున్నాయి. ఇవి ప్రముఖ కంపెనీలుకి చెందిన వాటిలానే పోలికలుతో ఏమాత్రం నకిలీ అనేది పోల్చుకోకుండా వీటిని తయారు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఈ నకిలీ వస్తువులు డిటర్జెంటు, కాఫీ, టీ పౌడర్లకే కాకుండా ఆహార పదార్థాలకు కూడా నకిలీ వస్తువుల అమ్మకాలు జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్నారు. ఈ నకిలీ వస్తువులు జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు వంటి నగరాలతో పాటు గిరిశిఖర గ్రామాలలో అధికంగా జరుగుతుంది. అయితే జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇలాంటి ఉత్పత్తులు అమ్మకాలు జరుపుతున్నారన్నది సర్వత్రా వినబడుతుంది. నకిలీ వస్తువులకు తోడు ఒడిషా వస్తువుల అమ్మకాలు జిల్లాలో జోరుగా జరుగుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాకి ఒరిస్సా రాష్ట్రం పక్కనే ఉండటంతో ఒరిస్సాలో నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా ఉండడం వల్ల ఒరిస్సాలో అమ్మవలసిన గోధుమ పిండి, డిటర్జెంటు పౌడర్, సబ్బులు ఇటువంటి చాలా వస్తువులు జిల్లాలో అమ్మకాలు జరుగుతున్నాయి. పక్క రాష్ట్రం వస్తువులు జిల్లాలో అమ్మకం జరపడం వలన రాష్ట్ర ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఉదాహరణకు ఐటీసీ కంపెనీకి చెందిన ఆశీర్వాద్ గోధుమ పిండి ధర ఆంధ్రాలో ధర 73 ఉండగా అదే గోధుమ పిండి ధర ఒరిస్సాలో 56గా ఉంది. హిందూస్తాన్ కంపెనీకి చెందిన సర్ఫ్‌ఎక్సెల్ పౌడర్ ఆంధ్రలో ధర 85 ఉండగా అదే వస్తువు ఒరిస్సాలో ధర 65గా ఉంది. ఇవేకాక సబ్బులు, సాల్ట్ ఇకా అనేక రకాల నిత్యవసర వస్తువులు ధరలు ఆంధ్రాకి ఒడిషాకి ధరలలో వ్యత్యాసం ఉండడంతో ఒరిస్సా ఉత్పత్తులని ఆంధ్రాలోకి అక్రమంగా తీసుకొచ్చి అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో రాష్ట్ర ఆదాయనికి గండి కొడుతూ తమ జోబులు నింపుకుంటున్నారు నకిలీ మాఫియా.. ఇప్పటికైనా జిల్లా విజిలెన్స్ అధికారులు నిద్ర మత్తు వీడి నకిలీ వస్తువులపై దాడులు చేస్తేగాని ఈ నకిలీ మాఫీయా ఆగడాలకు ముగింపు ఉండదు..

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్.. కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్–వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రిఫైనరీ ఏర్పాటు తర్వాత రామాయపట్నం పోర్టు ఒక ప్రధాన కంటైనర్, బల్క్ కార్గో కేంద్రంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకు ప్రత్యేక రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు.

పోర్టులకు సమీపంలో పోర్టు టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా అపార అవకాశాలు ఉన్నాయని సీఎం దిశానిర్దేశం చేశారు. రెండో దశలో చేపడుతున్న బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా చూడటమే లక్ష్యమని, తద్వారా ఏపీ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణంతో అక్కడి ఓడరేవులు ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ తరుణంలో భారత్‌లోని తూర్పు తీర పోర్టులే సురక్షితమన్న భావన బలపడుతోందని సీఎం అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్‌గా మార్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?

పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. "అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా? చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు" అంటూ కేంద్రంపై మండిపడ్డారు. గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా? ఇది వాళ్ల జాగీరా?" అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి

అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. "ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం" అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం

అమరావతిలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు దుర్మార్గమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు పొట్టిశ్రీరాము లు త్యాగనిరతి స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల హామీని నిలబెట్టుకోవడమేనని స్పష్టం చేశారు. దోపిడీ, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ఎవరికీ సాయం చేయకూడదనే డీఎన్ఏ జగన్‌ది కాబట్టే, కన్నతల్లిని, చెల్లిని కూడా మోసం చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రూ. 14 లక్షల కోట్లు అడ్డగోలుగా అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని మంత్రి విమర్శించారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తాము అధికారంలోకి వచ్చాక ఐసీయూలోకి తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రంలో సౌకర్యవంతమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని నిమ్మల రామానాయుడు వివరించారు.

## హైదరాబాద్‌లో వర్షం.. ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావ రణం మారిపోయింది. సోమవారం సాయంత్రం భాగ్యనగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమ య్యాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందిప డ్డారు. మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు మోకాళ్ల లోతుకు వచ్చింది. నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీటిని తొలగించేందుకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగాయి.

## గుండెపోటు కథ ఆమె సృష్టే.. వివేకా కేసులో సునీతపై అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసుకు సంబంధించి అనేక కీలక విషయాలను, తన వాదనలను ప్రజల ముందుంచారు. వివేకా హత్య జరిగిన తర్వాత 'గుండెపోటు' అనే కథనాన్ని తెరపైకి తెచ్చిందే సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాబాయ్ నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి అని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. 2019 మార్చి 16న సిట్ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో సునీత స్వయంగా గుండెపోటు అనే అనుమానాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. తన తండ్రికి గతంలో స్టెంట్ వేశారని, ఆ కారణంగానే గుండెపోటుతో బాత్రూంలో పడి మరణించి ఉండొచ్చని ఆమె చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దీనికి బలం చేకూరుస్తూ, బీజేపీ నేత ఆదినారాయణ రెడ్డికి కూడా శివప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి వివేకా గుండెపోటుతో చనిపోయారని చెప్పిన వీడియోను అవినాశ్ ప్రదర్శించారు. తానే గుండెపోటు కథ అల్లి, ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. హత్య జరిగిన ప్రదేశంలో దొరికిన లేఖ అత్యంత కీలకమైన సాక్ష్యమని, ఆ విషయం తెలిసినా సునీత, ఆమె భర్త పోలీసులకు సమాచారం ఇవ్వలేదని అవినాశ్ ఆరోపించారు. పీఏ కృష్ణారెడ్డి ద్వారా లేఖ ఫొటోలు, డెడ్ బాడీ ఫొటోలు చూసినా, అది హత్య అని స్పష్టంగా తెలుస్తున్నా విషయాన్ని దాచిపెట్టడం సాక్ష్యాలను తారుమారు చేయడమేనని అన్నారు. 2020 జులై 28న సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో లేఖ గురించి తనకు తెలుసని అంగీకరించిన సునీత, సరిగ్గా నెల రోజుల తర్వాత ఆగస్టు 27న ఇచ్చిన మరో స్టేట్‌మెంట్‌లో తనకు ఏమీ గుర్తులేదని చెప్పడం విచారణను పక్కదారి పట్టించడమేనని విమర్శించారు. ఒకసారి ఇచ్చిన వాంగ్మూలాన్ని కప్పిపుచ్చుకోవడానికి సీబీఐ మరో వాంగ్మూలం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కేసులో ఎన్నో కీలకమైన అంశాలు ఉన్నప్పటికీ, వాటిపై సునీత ఎందుకు తదుపరి విచారణ కోరడం లేదని అవినాశ్ నిలదీశారు. "నిందితుడు దస్తగిరి తన వాంగ్మూలంలో, హత్యకు ముందు వివేకాను డాక్యుమెంట్ల కోసం తీవ్రంగా కొట్టామని, వాటిని తీసుకున్నాకే చంపామని చెప్పాడు. ఆ కీలకమైన డాక్యుమెంట్లు ఏవి? వాటిని రికవరీ చేయాలని సునీత ఎందుకు అడగడం లేదు? వివేకా రెండో భార్య షమీం, ఆమె కుమారుడు షహన్‌షాకు ఆస్తులు చెందకుండా ఉండేందుకు ఈ హత్య జరిగి ఉండవచ్చన్న కోణంలో ఎందుకు విచారణ జరపడం లేదు? వివేకా తన ఆస్తులను వారికి ఇవ్వాలనుకున్న విషయం విచారణలో స్పష్టమైంది. దీనివల్ల నష్టపోయేది ఎవరు? ఆ దిశగా దర్యాప్తు జరపాలని ఎందుకు కోరడం లేదు? దస్తగిరి తన స్టేట్‌మెంట్‌లో వివేకాకు ఉన్న అక్రమ సంబంధాల గురించి ప్రస్తావించాడు. ఆ నేపథ్యంలో కూడా హత్య జరిగి ఉండొచ్చు కదా? ఆ కోణంలో విచారణ జరపాలని ఎందుకు అడగడం లేదు? హత్య జరిగిన రోజు రాత్రి వివేకా ఇంటి వద్ద ఉండే అటెండర్ పండింటి రాజశేఖర్‌ను, సునీత తల్లి సౌభాగ్యమ్మ, భర్త రాజశేఖర్ రెడ్డి బలవంతంగా కానిపాకం పంపించారు. ప్రతిరోజూ ఉండే అటెండర్‌ను ఆ ఒక్కరోజే ఎందుకు పంపించాల్సి వచ్చింది? ఇది అనుమానాస్పదం కాదా?" అని అవినాశ్ ప్రశ్నించారు. హత్యలో తానే ఉన్నానని అంగీకరించిన అప్రూవర్ దస్తగిరి బెయిల్‌ను రద్దు చేయాలని తాము కోర్టుకు వెళితే, సునీత వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ వేసి, లూథ్రా వంటి సీనియర్ న్యాయవాదిని పెట్టి మరీ దస్తగిరి బెయిల్‌ను ఎందుకు కాపాడుతున్నారని అవినాశ్ ప్రశ్నించారు. ఇది వారి మధ్య ఉన్న కుమ్మక్కును బయటపెడుతోందన్నారు. ఢిల్లీలోని ఓ తెలుగు పెద్దమనిషి అండతో సీబీఐ డైరెక్టర్‌ను నియమించుకుని, చంద్రబాబుతో కలిసి సునీత ఈ కేసు విచారణను పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకున్నారని అవినాశ్ ఆరోపించారు. తాము చెప్పినట్టు వాంగ్మూలం ఇవ్వని సాక్షులను సీబీఐ విచారించలేదని, కేవలం ట్యూటర్ చేసిన సాక్షులతోనే స్టేట్‌మెంట్లు రికార్డు చేయించిందన్నారు. హిమకుంట్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని, "అవినాశ్ రెడ్డి గుండెపోటు అని చెప్పాడని నువ్వు చెప్పాలి" అని సునీత, ఆమె భర్త ఒత్తిడి చేశారని, కానీ ఆ వ్యక్తి అబద్ధం చెప్పడానికి నిరాకరించారని వివరించారు.

రాబోయే ఎన్నికల వరకు ఈ కేసును రాజకీయంగా వాడుకోవాలనేది చంద్రబాబు, సునీతల ఉమ్మడి లక్ష్యమని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. కేసు విచారణలో అనవసర పిటిషన్లు వేస్తూ ట్రయల్‌ను ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడి దయ, చట్టం ముందు తాను నిర్దోషిగా నిరూపించుకుంటానని, నిజం ఏదో ఒక రోజు తప్పకుండా బయటకు వస్తుందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన మంత్రి సంధ్యారాణి



**సాలూరు పెన్ పవర్ మార్చి 16:** రైతన్న మీకోసం కార్యక్రమాన్ని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సాలూరు మండలం, మామిడిపల్లి గ్రామంలో నిర్వహించి, గ్రామ సభలో రైతులు ప్రజలు కష్టనష్టాలు తెలుసుకొని సమస్యను అడిగి మంత్రి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు బాంధవుడని రైతులు సంక్షేమానికి కృషి చేస్తున్నారని మంత్రి సంధ్యరాణి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చేనా సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారని గర్వంగా చెప్పారు. మహిళలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం ఇచ్చిన హామీను నిలబెట్టుకుని రైతులు బ్యాంకు ఖాతాలకు 4 వేల రూపాయలు జమ చేయడం జరిగిందని, ఈ నిధులు రైతులు తమ వ్యవసాయ మదుపులకు వినియోగించుకోవాలని కోరారు. సాలూరు నియోజకవర్గం పరిధిలో రిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సాలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేశ్వరరావు స్థానిక నాయకులు బి తవుడు మహిళా మండలి టిడిపి అధ్యక్షురాలు డొంక పద్మావతి సాలూరు మండల టిడిపి నాయకులు అప్పికొండ యుగంధర్ సాలూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మంత్రి సంధ్యారాణి మామిడిపల్లి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.




# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి16:** మండల పరిధిలోని పరీక్ష కేంద్రాలను ఎంపీడీవో రమణబాబు పరిశీలించారు. మండలంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో భాగంగా కేజీబీవీ, జీటీడబ్ల్యూ పరీక్ష కేంద్రాలను ఆయన వ్యవసాయ అధికారి గిరిబాబుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, పరీక్షలు రాస్తున్న వారు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పరీక్ష కేంద్రాల ప్రత్యేక అధికారులను సూచించారు.పరీక్షల నిర్వహణ సక్రమంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది

- అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి
- ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 16 :** అమర జీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం పాత బస్టాండ్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్జీఓ హోం వద్ద ఏర్పాటు చేసిన వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న వర్చువల్ కార్యక్రమాన్ని వీక్షించారు. వీక్షించిన వారిలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి, 1952 డిసెంబర్ 15న అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించారని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన ఆయన తెలుగువారి ఆత్మగౌరవం కోసం చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. దీని వలన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పడినట్లు పేర్కొన్నారు. ఆయన త్యాగానికి గుర్తుగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందామని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఆయన ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార



దీక్ష చేసి అమరులైనట్లు పేర్కొన్నారు. ఉద్యోగానికి రాజీనామా చేసి గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గంలో పయనించినట్లు చెప్పారు. గాంధీజీ ఆశయాల కోసం తన జీవితాన్ని అంకితం చేసినట్లు వివరించారు. ఆయన మరణం తర్వాత జరిగిన సామూహిక నిరసనలతో, కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ తయారు చేసిన ప్రేరణసఖి - 100 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఈఈడబ్ల్యుఐడిసి డెరక్టర్ పిఎంజె బాబు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, మెప్మా పిడి వెంకటరావు, తహసీల్దార్ గణపతిరావు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకీలి వస్తువులు విక్రయాలు

- ప్రముఖ బ్రాండ్ల పేర్లు మాదిరిగా నకీలి వస్తువులు
- నిత్యావసర వస్తువుల నుండి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నీ నకిలీలే
- వారపు సంతలలో గిరిజనులకు అంటకడుతున్న వ్యాపారులు
- చిరు వ్యాపారులకు అధిక లాభాల ఆశచూపి అమ్మకాలు జరుగుతున్న వైనం
- నామ మాత్రపు తనిఖీలు కారణంగానే నకిలీ వస్తువుల విక్రయాలకు కారణం







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 16 :**పార్వతీపురం మన్యం జిల్లాలో నకిలీ వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిత్యావసర సరుకులలో ప్రముఖ బ్రాండెడ్ వస్తువుల పేరుతో నకిలీ ఉత్పత్తులు తయారు చేసి జిల్లాలోని చిరు వ్యాపారుల ద్వారా విక్రయాలు సాగుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేర్లు మాదిరి గానే నకిలీ వస్తువుల పేర్లు చిన్న అక్షరం మార్పుతో అచ్చంగా అసలైన వస్తువుల పేర్లు లాగా ఉండటంతో అమాయకులైన గిరిజనులు, పల్లెటూరి కూలీలు ఈ నకిలీ వస్తువులను ఒరిజినల్ వస్తువులనుకుని కొనుక్కుంటూ మోసానికి గురౌతున్నారు. ఆహార పదార్థాల మొదలుకొని విత్తనాలు, మందులు, మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్ని రంగాల్లోనూ ఈ కల్తీ మాఫియా జిల్లాలో విస్తరించింది. నిత్యం వినియోగించే ప్రముఖ కంపెనీలకు చెందిన టీ పౌడర్, కాఫీ, డిటెర్జెంట్ సబ్బులు, డిటర్జేంట్ పౌడర్, స్నానపు సబ్బులు, వంటివి నకిలీ వస్తువులు మార్కెట్లలో అధికంగా చలామణి అవుతున్నాయి. ఇవి ప్రముఖ కంపెనీలుకి చెందిన వాటిలానే పోలికలుతో ఏమాత్రం నకిలీ అనేది పోల్చుకోకుండా వీటిని తయారు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఈ నకిలీ వస్తువులు డిటర్జెంటు, కాఫీ, టీ పౌడర్లకే కాకుండా ఆహార పదార్థాలకు కూడా నకిలీ వస్తువుల అమ్మకాలు జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్నారు. ఈ నకిలీ వస్తువులు జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు వంటి నగరాలతో పాటు గిరిశిఖర గ్రామాలలో అధికంగా జరుగుతుంది. అయితే జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇలాంటి ఉత్పత్తులు అమ్మకాలు జరుపుతున్నారన్నది సర్వత్రా వినబడుతుంది.

నకిలీ వస్తువులకు తోడు ఒడిషా వస్తువుల అమ్మకాలు జిల్లాలో జోరుగా జరుగుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాకి ఒరిస్సా రాష్ట్రం పక్కనే ఉండటంతో ఒరిస్సాలో నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా ఉండడం వల్ల ఒరిస్సాలో అమ్మవలసిన గోధుమ పిండి, డిటర్జెంటు పౌడర్, సబ్బులు ఇటువంటి చాలా వస్తువులు జిల్లాలో అమ్మకాలు జరుగుతున్నాయి. పక్క రాష్ట్రం వస్తువులు జిల్లాలో అమ్మకం జరపడం వలన రాష్ట్ర ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఉదాహరణకు ఐటీసీ కంపెనీకి చెందిన ఆశీర్వాద్ గోధుమ పిండి ధర ఆంధ్రాలో ధర 73 ఉండగా అదే గోధుమ పిండి ధర ఒరిస్సాలో 56గా ఉంది. హిందూస్తాన్ కంపెనీకి చెందిన సర్ఫ్ఎక్సెల్ పౌడర్ ఆంధ్రలో ధర 85 ఉండగా అదే వస్తువు ఒరిస్సాలో ధర 65గా ఉంది. ఇవేకాక సబ్బులు, సాల్ట్ ఇకా అనేక రకాల నిత్యవసర వస్తువులు ధరలు ఆంధ్రాకి ఒడిషాకి ధరలలో వ్యత్యాసం ఉండడంతో ఒరిస్సా ఉత్పత్తులని ఆంధ్రాలోకి అక్రమంగా తీసుకొచ్చి అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో రాష్ట్ర ఆదాయనికి గండి కొడుతూ తమ జోబులు నింపుకుంటున్నారు నకిలీ మాఫియా.. ఇప్పటికైనా జిల్లా విజిలెన్స్ అధికారులు నిద్ర మత్తు వీడి నకిలీ వస్తువులపై దాడులు




చేస్తేగాని ఈ నకిలీ మాఫీయా ఆగడాలకు ముగింపు ఉండదు..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పరీక్షా కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 16:** పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని భాష్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు కల్పించిన వసతులను స్వయంగా పర్యవేక్షించారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గదుల్లో తగినంత వెలుతురు, ఫ్యాన్లు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వేసవి దృష్ట్యా తాగునీటి లభ్యతపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతం, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిఘా ఉంచాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# అమరజీవికి ఘన నివాళులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డి.ఆర్.ఒ. లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయునిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని డి.ఆర్.ఓ అన్నారు.

ఆయన జీవితమంతా సమాజ సేవ, హరిజనోద్ధరణ, ఖాదీ ప్రచారం వంటి ప్రజాహిత కార్యక్రమాలకు అంకితం చేశారని. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోసం ఆయన దీక్ష చేపట్టారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువతరం ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిస్తూ తెలుగు జాతి ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో డి.ఎస్.ఓ సూర్య ప్రకాష్, ఎ.ఓ. సూర్యనారాయణ, కలెక్టర్ కార్యాలయం సూపరింటెంట్లు, మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు జాతికి శాశ్వత ప్రేరణ

* 125వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 16 :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని మంత్రి అచ్చన్నాయుడు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష, అచంచల సంకల్పం తెలుగు జాతి చరిత్రలో అజరామరంగా నిలిచిపోయిందని కొనియాడారు. పొట్టి శ్రీరాములు మహోన్నత త్యాగానికి గుర్తింపుగా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ఈ విగ్రహం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. 1952లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించారు. ఆయన త్యాగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమై, చివరకు 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేందుకు మార్గం సుగమమైంది. భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కూడా ఆయన త్యాగం ప్రధాన కారణంగా నిలిచింది. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని, తెలుగు జాతి చరిత్రలో ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గాలికూంటు వ్యాధి టీకాల గోడ పత్రిక ప్రారంభం.

* గాలికుంటూ వ్యాధి టీకాల గోడపత్రికల విడుదల చేసిన ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం మార్చి 16 పెన్ పవర్.** మండలంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల గోడపత్రికలను సోమవారంనాడు ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పోషకులు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితే రైతులు ఆర్థిక స్థితి బలపడుతుందని తెలిపారు. ఈ గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం 2026 మార్చి నుండి ఏప్రిల్ 29 వరకు నిర్వహించబడతాయని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. పశువులలో గాలికుంటూ వ్యాధి టీకాలవలన కలిగే లాభాల గురించి పశువైద్య అధికారి పి.లక్ష్మణరావు, వివరించారు. ఈ టీకాల వలన వ్యాధిని నిరోధించి, పాల ఉత్పత్తి తగ్గకుండా క్రమబద్ధి కరించవచ్చునని. మగ పశువులలో పని సామర్థ్యం తగ్గకుండా కాపాడుకోవచ్చు. అలాగే దూడలలో మరణాలను నివారించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగాపడుతుందని. కావున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 4 నెలల వయసు దాటిన ప్రతి ఆవు, గేదె జాతి పశువులకు తప్పనిసరిగా టీకా వేయించు కోవాలని లక్ష్మణరావు తెలిపారు. ఏ.హెచ్.ఏ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే

## 'వాట్సాప్ గవర్నెన్స్' బోర్డులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 16 :** ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వాట్సాప్ గవర్నెన్స్' స్టాండింగ్ బోర్డులను జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జిల్లాకు 81 స్టాండింగ్ బోర్డులు మంజూరయ్యాయని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. బాలమన్ సింగ్ కలెక్టరుకు వివరించారు. ఈ బోర్డుపై ఉన్న క్యూఆర్ కోడ్ లేదా వాట్సాప్ నంబర్ (95523 00009) ద్వారా ప్రజలు ఒకే ఒక్క మెసేజ్‌తో దాదాపు 300కు పైగా ప్రభుత్వ సేవలను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ బోర్డులను ప్రజలు ఎక్కువగా సందర్శించే ప్రాంతాలైన గ్రామ/వార్డు సచివాలయాలు, బస్టాండ్లు మరియు ఇతర జనసమూహ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, ఇంటి నుంచే తమ మొబైల్ ద్వారా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలక్టర్ పిలుపునిచ్చారు. ప్రజల చేతిలో ప్రభుత్వం అనే నినాదంతో దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ వినూత్న డిజిటల్ గవర్నెన్స్ అమలు అవుతోందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సమాచార శాఖ అధికారులు ఎం.గజపతిరావు, జి.వి.రవికుమార్, ఇతర సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతికి శిరస్మ నీయుడు.. ఎమ్మెల్యే కళా వెంకట్రావు..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 16.** తెలుగుజాతికి చిరస్మనీయుడుగా పొట్టి శ్రీరాములు ఆదర్శంగా నిలిచారని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన నాయకుల ఆలోచన విధానమే ప్రస్తుత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి మండలంలోని పంచాయతీల వారీగా పంపిణీ చేయవలసిన చెత్త తోపుడుబలను ఆయన ప్రారంభించారు. అదే విధముగా గ్రామాల వారీగా పర్యటిస్తూ ప్లాస్టిక్ ఇనుము వంటి వ్యర్థాలను సేకరించి వాటికి తగిన ధర ప్రకారం నిత్యవసర వస్తువులను సరఫరా చేయుట కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం మాజీ ఇంచార్జ్ కుచ్చర్లపాటి త్రిమూర్తుల రాజు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు పాల్గొన్నారు.

# జిందాల్ పీవోటి రైతులకు న్యాయం చెయ్యండి!

**జిల్లా కలెక్టర్ కి వినతినిచ్చిన భీశెట్టి బాబ్జి**




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 16 :** ఎస్.కోట మండల పరిధిలోని బొడ్డవర ప్రాంతంలో 2009లో ఏటా 1.4 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో జిందాల అల్యూ మినా కర్మాగారం ఏర్పాటు చెయ్యాడానికి రాష్ట్ర ప్రభుత్వం జరిపిన భూ సేకరణలో అనేక అవకతవకలు జరిగాయని వాటిపై తరచూ లోక్ సత్తా ప్రశ్నిస్తూనే ఉందని రెవెన్యూ అధికారులు, జిందాల్ యజమానులు చేసిన తప్పుల వలన సుమారు 18 మంది పీవోటి రైతులు 74.15 ఎకరాల భూమిని కోల్పోయిన పరిస్థితి నెలకొందని నేటికి జిందాల్ భూ సేకరణ జరిగి 17 సంవత్సరాలు పూర్తి అయినా పీవోటి రైతులకి న్యాయం జరగక తీవ్ర ఆందోళన చెందుతున్నారని కొంతమంది రైతులు చనిపోయారని, వెంటనే పీవల్ రైతులతో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేసి రైతులకు తగిన న్యాయం చేస్తూ పారితోషికం విడుదల చేయాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ ని కోరారు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందచేశారు.

జిల్లాలోని ప్రధాన పార్టీల నాయకులకు రైతుల పట్ల కనీస ఆదరణ లేని కారణంతో ఎవరు అధికారంలో ఉన్నా జిందాల్ రైతులకు తీరని అన్యాయం జరిగిందని, పారితోషకం, ఫలసాయం పొడకుండానే రైతులను పోలీసులు, జిందాల్ యజమానులు అడ్డుకున్నారని ఇది మంచిపద్ధతి కాదని త్వరలోనే జిందాల్ భూ సేకరణ ప్రాంతంలో చిన్న పరిశ్రమలు వస్తాయని ప్రభుత్వం ప్రకటించిందని శంకుస్థాపన జరిగేలోగా జిందాల్ పీవోటి రైతులకు న్యాయం చెయ్యాలని కలెక్టర్ రాంసుందర్ రెడ్డిని కోరామని భీశెట్టి తెలిపారు.

# మార్చి 28 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు




**సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 16:** ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో చివరి దశకు చేరుకుందని సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ తెలిపారు. అదేవిధంగా ఖరీఫ్ పంట కాలం ముగుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం నిర్ణయం మేరకు ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని రైతు సేవా కేంద్రాలు ఈ నెల 28 వరకు మాత్రమే పనిచేస్తాయని జెసి తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను 28 వ తేదీతో మూసివేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఖరీఫ్ 2025-26 సీజన్‌లో జిల్లాలోని 367 రైతు సేవా కేంద్రాల ద్వారా మొత్తం 4.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జెసి వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి మద్దతు ధర (మీరా)గా సుమారు రూ.974 కోట్లు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, దీని ద్వారా జిల్లాలో 88,877 మంది రైతులు లబ్ధి పొందినట్లు జెసి వివరించారు.

ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన ధాన్యం ఇంకను రైతుల వద్ద మిగిలి ఉంటే, 28 వ తేదీ గడువు లోగా సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు తీసుకువచ్చిల విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు జెసి విజ్ఞప్తి చేసారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# మానవత్వం చాటుకున్న కిమిడి రామ్ మాలిక్ నాయుడు లబ్ధిదారుల ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గరివిడి పెన్ పవర్ మార్చి 16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుడుతూ, లబ్ధిదారుల గడప వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేసి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, యువ నాయకులు శ్రీ కిమిడి రామ్ మాలిక్ నాయుడు తన ఉదారతను చాటుకున్నారు.

చీపురుపల్లి నియోజకవర్గంలోని గరివిడి మండలంలో పర్యటించిన ఆయన, ఇటీవల వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రస్తుతం ఇళ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్న 29 మంది లబ్ధిదారులను స్వయంగా కలిశారు. ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 19,13,587/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని ఆప్యాయంగా అడిగి తెలుసుకుంటూ, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా, నేరుగా నాయకుడే ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించడం పట్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవతో ఇంటికే వచ్చి చెక్కులు అందించిన శ్రీ కిమిడి రామ్ మాలిక్ నాయుడు కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆయనతోపాటుగా రైతు సంఘం అధ్యక్షులు పైల బలరాం, గరివిడి మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు సారీ పాక సురేష్ బాబు, గరివిడి మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మహంతి రమణమూర్తి, శివరాం మాజీసర్పంచ్ కుమిలి శ్రీను, శేరిపేట్ మాజీ సర్పంచ్ పిల్లా అప్పారావు , సీనియర్ నాయకులు రాంబాబు పాల్గొన్నారు.ద

# ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 16 :** మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఏ, బీ సెంటర్లను గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో, సీ సెంటర్‌ను కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని ఎనిమిది పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉదయం 7 గంటల నుంచే ఉత్సాహంగా, కొంత ఆందోళనతో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మూడు పరీక్షా కేంద్రాలకు గాను మొత్తం 596 మంది విద్యార్థులు నమోదు కాగా, 592 మంది పరీక్షకు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు హాజరు కాలేకపోయారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.


# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 397 వినతులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16 :**జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్‌కు ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు అందాయి. వివిధ సమస్యలపై మొ త్తం 397 వినతులు అధికారులు స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వ ర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు తమ సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంక్షేమ పథకాల అమలులో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు, ఇళ్ల స్థలాల మంజూరు, రైతు బజార్లలో దుకాణాల కేటాయింపు, లేఅవు ట్ల క్రమబద్ధీకరణ, ఇంటి పన్ను చెల్లింపులు, విద్య, వైద్య సేవలు, శాంతి భద్రతలకు సంబం ధించిన అంశాలపై పలు వినతులు సమర్పించా రు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌తో పాటు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌చార్జ్ డీఆర్వో శేషశైలజ, ఏడీసీ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.అదేవిధంగా కలెక్టరేట్ ప్రాంగణం లోని ఎన్ఐసీ వీసీ హాల్‌లో నిర్వహించిన రెవె న్యూ క్లినిక్‌లో విశాఖపట్నం, భీమిలి ఆర్డీవోలు మరియు ఆయా మండలాల తహశీల్దార్లు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తదుప రి చర్యలు చేపట్టారు.మొత్తం అందిన 397 వినతుల్లో, రెవెన్యూ శాఖకు సంబంధించినవి 119, జీవీఎంసీకి సంబంధించినవి 94, పోలీస్ శాఖకు సంబంధించినవి 26, ఇతర శాఖలకు సంబంధించినవి 158 ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.








## జనసేన పార్టీలోకి రిటైర్డ్ డిప్యూటీ రిజిస్టర్ చేరిక.

జిల్లాలో పార్టీకి కొత్త బలం తెచ్చిన రిటైర్డ్ గ్రూప్ వన్ ఆఫీసర్ సిదరి రామ్మూర్తి



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు పంచాయతీ సంగోడి గ్రామస్తుడు సిదరి రామ్మూర్తి డివిజనల్ సహకార శాఖ అధికారిగా విజయనగరంలో రిటైర్డ్ అయ్యారు అత్యధిక జనాభా కలిగిన కొండదొర సామాజిక వర్గం నుండి ఈయన వచ్చారు అనేక గిరిజన సంఘాలతో పనిచేసిన అనుభవం కలిగిన వ్యక్తిగా సీదరి రామమ్మూర్తికు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరాను అని అయన అన్నారు శనివారం పాడేరు పర్యటనకు వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ రాకనేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ పౌరసరపర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన మేరకు పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పాడేరు మండలం లగిశపల్లి వద్ద మాజీ గ్రూప్ -1 అధికారి సీదరి రామ్మూర్తి, మాజీ డీసీసీ అధ్యక్షులు వంతల సుబ్బారావు, మొట్టడం బాలరాజు తదితరులు జనసేనలో జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యణ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు పార్టీ పురోగతికి పనిచేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అని ఈ సందర్భంగా అయన మీడియా కు తెలిపారు

## రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులు జమ
- "రైతన్న మీ కోసం" వారోత్సవాల్లో మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, పార్టీ నాయకులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి16.**రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ, పాత ముంచంగిపుట్టులో రైతన్న మీ కోసం వారోత్సవాల్లో టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య అన్నారు. రైతన్న మీ కోసం వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆమె కూటమి నాయకులతో కలిసి రైతుల ఇంటిటికి వెళ్లి, అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం కింద మూడవ విడత 6వేల రూపాయలు కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. అర్హులైన ప్రతి రైతు ఖాతాల్లో 3 విడతలుగా మొత్తం 20 వేల రూపాయలు ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జామ చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పథకాలు, రైతులకు ప్రభుత్వం సహాయాల గురించి వివరించి, రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల టీడీపీ మండల కార్యదర్శి కొంతేరీ జాగత్రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ మాజీ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అరకు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో, జనసేన ఉపాధ్యక్షులు మట్టం సూర్యనారాయణ, మండల కోశాధికారి వంతల జగదీష్, క్లస్టర్ ఇంచార్జి బి రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మెగా పశు వైద్య శిబిరం.

పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏ హెచ్). లోకుల రమేష్.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 16.** అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కమిటీ (ఏఎంసి) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పశు వైద్య శిబిరం విజయవంతమైందని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. లోకుల రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని చౌడుపల్లి గ్రామంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ గేమిలి లలిత అధ్యక్షతన ఈ మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 120 మంది రైతులు పాల్గొన్నారన్నారు. 80 పశువులకు గాలి కుంటి వ్యాధి టీకాలు, 130 మేకలు మరియు గొర్రెల పారుడు టీకాలు వేయడం జరిగింది అన్నారు. 60 కోళ్లకు పౌల్ పాక్స్ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఖరీదైన మినరల్ మిక్సర్, కాల్షియం సప్లిమెంట్స్, డి వార్మింగ్ మెడిసిన్స్ జీర్ణశక్తిని పెంచే పౌడర్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ప్రాంతీయ పశువ్యాధి నిర్ధారణ కేంద్రం (ఏ డి డి ఎల్) ద్వారా రక్త, మూత్ర ,మరియు పేడ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే రైతులందరికీ వేసవిలో పశుగ్రాసాల నిల్వల పైన పశుపోషణ పైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతపల్లి మరియు పాడేరు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్స్ కిలో ఊర్మిళ దేవి, మచ్చల మంగ తల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు చైర్ పర్సన్స్ కు పశుసంవర్ధక శాఖ ఏడి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, మార్కెట్ యార్డైరెక్టర్స్ పెదిరెడ్ల బేతాళుడు, సిహెచ్ ఈశ్వరమ్మ, అప్పారావు, లక్కోజు నాగభూషణం, మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ జగన్, డాక్టర్.సౌజన్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యం లీగ్ 2026...జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కురుపాం, పెన్ పవర్, మార్చి 16 :** జియ్యమ్మవలస మండలం రావాడ రామభద్రపురం గ్రామంలోని +uౌెూఏూ లో ఈ నెల 19 నుంచి 21వరకు జరగనున్న మన్యం లీగ్ 2026...జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు సంబందించిన పోస్టరును జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి విడుదల చేసారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డీఎస్డీఓ కె.శ్రీధర్ రావు పాల్గొన్నారు.



## "రైతన్నా మీకోసం"కార్యక్రమంలో లో పాల్గొన్న కిమిడి కళా వెంకటరావు



**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ మార్చి 16.**గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" వారోత్సవాలు సందర్భంగా గుర్ల మండలం, జూ= పేట, మరియు రాగోలు గ్రామాలలో రైతు సేవ కేంద్రంలా పరిధిలో ఈరోజు రైతుల ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించిన.

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళావెంకట రావు

ఇది ప్రజా ప్రభుత్వం అని చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలో 20,000 ఈ సంవత్సరం పెట్టుబడి సాయం అందించడం జరిగిందని ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా పలువురు కూటమి నాయకులు, రైతులు, అధికారులుపాల్గొన్నారు.

## రైతన్నకు మాటిచ్చాం పంట సాయం అందించి నిలబెట్టుకున్నాం ...!





**రైతన్న మీకోసం వారోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి16:** అన్నదాతలకు అండగా ఉంటామని వారి ఖాతాల్లో ఏడాదికి పంటసాయంగా రూ. 20,000 అందిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ మాటను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. పాడేరులో సోమవారం నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే ధ్యేయంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే రూ. 20000 నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్,నారా లోకేష్ జమ చేయగలిగారన్నారు. గతంలో రెండు విడతలుగా రూ.14000 ఇప్పుడు మూడో విడతగా రూ. 6000 మొత్తం రూ. 20000 రైతుల ఖాతాలో జమ అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే రూ.4000 అందరికీ అందాయని పిఎం కిషన్ మాత్రం సాంకేతిక సమస్యల కారణంగా కొందరికి మాత్రమే పడ్డాయని మిగిలిన వారికి కూడా రెండు మూడు రోజుల్లో జమవుతాయని చెప్పారు. రైతులకు ఇచ్చిన మాట మాత్రమే కాకుండా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి రూ.15000 చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తామని చెప్పింది చెప్పినట్లుగా చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగి యువతను ఆదుకోవాలని ఉద్దేశంతో ఎన్నికలు ఇచ్చిన హామీ కు కట్టుబడి 16000 డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. వీటితోపాటు కానిస్టేబుల్ ఉద్యోగాలు కొన్ని చెప్పినవి కొన్ని చెప్పనవి కూడా అమలుచేసి ప్రజా ప్రభుత్వంగా నిరూపించుకున్నామన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం గ్రామాల్లో నిర్వహణ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 16:**గూడెం కొత్త వీధి మండలంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం వివిధ గ్రామాల్లో నిర్వహించారు. మండల పరిధిలోని పెదవలస, దుచ్చెర్లపాలెం, గాలికొండ, అడగరపల్లి, సంకాడ కొత్తూరు, బూరుగుపాకలు, ఆసరాడ, కొడిసింగి, బోనంపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగింది అని మండల వ్యవసాయ శాఖ అధికారి డి గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, నీటి భద్రత, రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రభుత్వ పథకాలపై రైతులకు అధికారులు వివరించారు. రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని, యంత్రపరికరాల వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామాల రైతులు, కూటమి నాయకులు, రైతు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు. అడగరపల్లిలో టిడిపి మండల అధ్యక్షుడు పి. కొండలరావు, ఆసరాడలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఎఎంసీ డైరెక్టర్ ఎం. శరబన్న దొర, పిఎసిఎస్ చైర్మన్ నూకరాజు, టిడిపి పంచాయతీ ప్రధాన కార్యదర్శి ఎస్. రంగారావు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై అవగాహన కల్పించారు.

## దివ్యాంగులకు బ్యాటరీట్రై సైకిల్ పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే : పల్లా



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 16 :** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజవర్గానికి చెందిన ఐదుగురు దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులు శాసనసభ్యుడు , ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి పార్టీ శ్రేణులు తీసుకురావడం జరిగింది . తక్షణమే స్పందించి 25వేల రూపాయలు విలువచేసే ఐదు బ్యాటరీ బ్యాటరీ ట్రై సైకిల్ ను గాజువాక కార్యాలయంలో వారికి అందజేశారు . దివ్యాంగులు సమస్యలు దృష్టికి తీసుకుని వస్తే సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని పల్లా అన్నారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 69వ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి , 86వ టిడిపి ఇన్చార్జ్ నల్లూరి సూర్యనారాయణ, 85వ టిడిపి అధ్యక్షుడు కర్రీ శైలేంద్ర , రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు, జిల్లా మహిళా నాయకురాలు అనంతలక్ష్మి ,జిల్లా టిఎన్ఎస్ అధ్యక్షుడు ఎస్ రతన్ కాంత్ , గాజువాక బిసి సెల్ అధ్యక్షుడు తమిరి శివప్రసాద్ ,గాజువాక మహిళా అధ్యక్షురాలు కనక భవాని, గాజువాక బిసి నాయకులు పోతిన వెంకటరావు ,దొడ్డి సత్య రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 16** అమర జీవులు పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా 66 వార్డులో వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం లో వాసవి కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు . మహనీయుడు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి, తెలుగువారికి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన ఘనత పొట్టి శ్రీరాములు కే దక్కుతుందని . అమరావతిలో 58 రోజులు దీక్షకి, రాష్ట్ర ప్రభుత్వం 58 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించి ఆ ప్రాంతాన్ని ఒక పెద్ద ఉద్యానవనముగా తీర్చిదిచ్చిన అధికారికంగా పొట్టి శ్రీరాములు ప్రతి సంవత్సరం జయంతి కార్యక్రమం నిర్వాహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా, జరుగుతున్న మహనీయుడి కార్యక్రమానికి స్వాగతిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . 66వ వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, వినాయక హౌస్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, 66వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు , పాల్గొన్నారు .

## ఆధునిక పట్టణ తరహాలో గాజువాక ప్రాంతం అభివృద్ధి


**-65 వ వార్డులో 2.20 కోట్ల పనులకు ఎమ్మెల్యే పల్లా శంకుస్థాపన**



**గాజువాక : పెన్ పవర్ ,మార్చి 16** జీవీఎంసీ పరిధిలో అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతను కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక 65 వ వార్డులో సుమారు 2.20 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి సోమవారం భానోజీతోట వద్ద శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కూటమి అధికారశీలోకి వచ్చిన తర్వాత వందలాది కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.క్రీడాకారులకు అందుబాటులో ఉండేలా ఇండోర్ స్టేడియంను ఆధునీకరించామని, కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడల నిర్మాణంతో పాటు మెట్ల మార్గాలను,తాగునీటి పైపులైను నిర్మాణం,వీధి రోడ్లు,కాలువలు,కల్వర్టులు నిర్మించామని చెప్పారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం ప్రచారానికే పరిమితం అయ్యాయని ఆరోపించారు.కూటమి అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని దశలవారీగా అమలు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు.గాజువాక ఒక మోడల్ పట్టణంగా రూపుదిద్దుకోనుందని ఇందుకోసం ఇందుకోసం సమగ్ర ప్రణాళికను రూపొందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,వార్డు అధ్యక్షుడు రట్టివాసు,బైపిల్లి గాంధీ,వార్డు మహిళా అధ్యక్ష,కార్యదర్శులు కోరుకొండ మంగ,కోట్నీ లక్ష్మి,జనసేన ఇంచార్జి రెయ్యి రత్నశీ,కార్పొరేషన్ డైరెక్టర్ అంగకృష్ణ,కర్రి కృష్ణ,వార్డు వెలమ సంఘం అధ్యక్షుడు భాస్కరరావు,కాకి స్వరూపారాణి, జయంతి చౌదరి,సంధ్య, ఎల్వి రమణ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ.

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్, మార్చి 16:** జిల్లాలోని మొదటి పత్రికా విలేకరులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి కలిసి విలేకరులకు అక్రిడేషన్ కార్డులను అందజేశారు.మొదటి విడతలో భాగంగా 137 కార్డులు రాగా అందులో అర్హులైన జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్,జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, చేతుల మీదుగా కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేసే విలేకరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు ప్రభుత్వం అందించే వివిధ సదుపాయాలు అందుతాయని పేర్కొన్నారు.కమిటీ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా కార్డులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, డివిజన్ పౌర సంబంధాల అధికారి వెంకటరావు,కార్యాలయం సిబ్బంది సంధ్య,కమిటీ సభ్యులు,సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం చెయ్యండి.



ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పిలుపు.

**అరకులోయ పెన్ పవర్ 16**:కేంద్రంలో బీజేపీ కూటమి ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని బలహీనపరచే చర్యలకు పాల్పడుతూ, పథకం పేరులోని మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించిందని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి తెలిపారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ యాత్ర" నిర్వహించబడుతున్నదన్నారు.దీనిలో భాగంగా 17-మార్చి-2026న మధ్యాహ్నం 3 గంటలకు అరకు నియోజకవర్గం మాడగడ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతక్క బుల్లిబాబు, అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శెట్టి గంగాధర్ స్వామి పాల్గొని హట్టగూడ, దళపతిగూడ, మాడగడ ప్రాంతాల గ్రామస్తులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ కల్పించే ఈ చట్టాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకుందాం గ్రామీణ పేదల హక్కులను కాపాడుకుందాం" అనే నినాదంతో ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు. షర్మిల రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్, విద్యార్థి విభాగం, కార్మిక విభాగం, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శాంతకుమారి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లగంజి సోమేశ్వరరావు, పాంగి గంగాధర్, కన్నూరి ప్రవీణ్, కిల్లో జగన్నాథం, టి. భీమరావు, మజ్జి అర్జున్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు ట్రైకార్ సబ్సిడీ రుణాలు

**విశాఖ జిల్లాకు 26 యూనిట్లు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16 :** గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిం ది. ఈ నేపథ్యంలో ట్రైకార్ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సమన్వయంతో గిరి జన మహిళా స్వయం సహాయక సంఘ సభ్యు లకు సబ్సిడీతో కూడిన రుణాలు అందిం చను న్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ మరియు ట్రైబల్ సబ్ స్కీన్ పథకం కింద విశాఖపట్నం జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులలో 26 మందిని ఎంపిక చేసి వారికి జీవనోపాధి యూని ట్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఇందుకు ప్రభుత్వం పరిపా లనా అనుమతులు మంజూరు చేసింది.

ఈ పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారునికి ట్రైకార్ ద్వారా గరిష్టంగా రూ.50,000 వరకు సబ్సిడీ లభించనుంది. అదనంగా ఉన్నతి పథకం నిధు ల ద్వారా రూ.1 లక్ష నుండి రూ.3 లక్షల వరకు వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పించనున్నారు.

పథకం ప్రయోజనం పొందాలంటే లబ్ధిదారు తప్పనిసరిగా గిరిజన కుటుంబానికి చెందిన మహిళా స్వయం సహాయక సంఘ సభ్యురాలు కావాలి. ఆమె వయస్సు 20 నుండి 45 సంవత్స రాల మధ్య ఉండాలి. బ్యాంకులు లేదా స్త్రీనిధి వద్ద ఎటువంటి మొండి బకాయిలు ఉండకూడ దు. ప్రస్తుతం ఉన్నతి పథకం కింద రుణం ఉండ కూడదు. అలాగే ప్రభుత్వం నుంచి గౌరవ వేత నం పొందుతున్న వారికి ఈ పథకం వర్తించదని అధికారులు తెలిపారు.లబ్ధిదారులు యూనిట్ మొత్తంలో 10 శాతం వాటా ధనాన్ని ముందుగా రాజు-క్రా ఉన్నతి రికవరీ ఖాతాలో జమ చేయాలి. లోన్ ప్రొటెక్షన్ స్కీమ్ ప్రకారం అప్పు మొత్తంలో ప్రతి రూ.1000కు రూ.4 చొప్పున బీమా ప్రీమి యం కూడా చెల్లించాలి.ఈ రుణాల ద్వారా లబ్ధిదారులు వ్యవసాయ ఆధారిత లేదా ఇతర స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించవ చ్చు. ఆటో, బిస్కెట్ తయారీ, బూటిక్, ఎంబ్రా యిడరీ, ఈవీ ఐస్‌క్రీమ్ వాహనాలు, వెండింగ్ వ్యాపారాలు, ఫోటో స్టూడియో, మొబైల్ షాప్, జీడిపప్పు, పూల వ్యాపారం, ఆటో రిపేర్ షాప్ వంటి వ్యాపారాలను ప్రారంభించే అవకాశం ఉంది.అర్హత కలిగిన గిరిజన మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు తమ గ్రామ లేదా మండల సమాఖ్య కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. వ చ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గిరిజన సంక్షే మ అధికారి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సభ్యులుగా ఉన్న కమిటీ పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనుంది.ఎంపికైన లబ్ధిదారులకు మార్చి 28 నాటికి యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన గిరిజన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా తమ ఆర్థిక స్థితిని మెరుగుపరు చుకోవాలని ఆయన సూచించారు.

# జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం






**పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ దినేష్ కుమార్**

**స్టాఫ్ రిపోర్టర్/పాడేరు,పెన్ పవర్, మార్చి 16:** జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణ కోసం అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. పరీక్షా గదులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, తాగునీటి వసతి, విద్యుత్ వెలుతురు, ఫ్యాన్ల ఏర్పాట్లపై ప్రధానోపాధ్యాయులు, చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లు, సిబ్బంది నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఉన్న నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.మాల్ ప్రాక్టీస్‌కు ఎటువంటి తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా పరీక్షలు సజావుగా సాగుతున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రామకృష్ణారావు, చీఫ్ సూపరింటెండెంట్ కె.జె. రమణ, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్విజిలేటర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్ దినేష్ కుమార్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 16:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ పరిపాలన విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి, దీపప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం అమూల్యమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా అమరావతిలో నిర్మించిన పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసార వీడియో లింక్ ద్వారా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కె. సాహిత్, కాకినాడ సహాయ కలెక్టర్ మనీషా, రాష్ట్ర జానపద కళలు సాంస్కృతిక సృజనాత్మక జానపద కళల చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, ఇన్‌చార్జ్ ఆర్డీవో ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, డీబీసీడబ్ల్యూఓ వి. గోపీనాథరావు, మాజీ ఎంపీపీ విజయరాణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సింహాచలం వేద పాఠశాల విద్యార్థుల ఘనత





**తిరుపతి వేద విద్వత్ సదస్సులో విజయకేతనం**

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 16 :**సింహాచలం పుణ్యక్షేత్రం కేవలం భక్తి కేంద్రంగా మాత్రమే కాకుండా వేద విద్యకు కూడా ప్రసిద్ధి చెందుతున్నదనే విషయం మరోసారి రుజువైంది. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలం ఆధ్వర్యంలో నడుస్తున్న వేద ఆగమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ దేవస్థానానికి గౌరవం తీసుకువచ్చారు. తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర వేద విద్వత్ సదస్సులో శుక్ల యజుర్వేద విభాగానికి చెందిన సింహాచలం వేద పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కఠినమైన 'క్రమాంతం'

పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. వేద ఆగమ పాఠశాలకు చెందిన యశ్విక్, ఋషిక్, శివరాం, రాజేంద్ర కుమార్ అనే విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పరీక్షల్లో విజయాన్ని సాధించి వేద విద్యలో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ విజయం ద్వారా సింహాచలం దేవస్థానానికి మరింత కీర్తి తీసుకొచ్చారు. పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులు తమ గురువులు, శుక్ల యజుర్వేద పండితులు ఆర్.వి. రాజేష్ శర్మ గారితో కలిసి దేవస్థాన కార్యనిర్వహణాధికారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో విద్యార్థులను అభినందిస్తూ వేద విద్యను అభ్యసిస్తూ విజయాన్ని సాధించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. వారి ప్రతిభకు గుర్తింపుగా ఉత్తీర్ణత పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ,

"వేద రక్షణే ధర్మ రక్షణ. ఆధునిక కాలంలోనూ మన సనాతన ధర్మాన్ని, వేద విద్యను ఇంత నిష్ఠతో అభ్యసిస్తున్న ఈ విద్యార్థులు రేపటి సమాజానికి దిశానిర్దేశకులు" అని పేర్కొన్నారు.

ఈ అభినందన కార్యక్రమంలో వేద పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంతాచార్యులు, వేద పండితులు కపిలవాయి నరసింహమూర్తి, గోదావరి సురేష్ శర్మ, ఘనపాఠి, అడ్మినిస్ట్రేషన్ ఏఈవో రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గురువుల పర్యవేక్షణతో పాటు దేవస్థాన యంత్రాంగం అందిస్తున్న సహకారం వల్లే విద్యార్థులు ఇలాంటి విజయాలను సాధిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. వేద విద్యలో సింహాచలం వేద ఆగమ పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం దేవస్థానానికి గర్వకారణమని వారు అభినందించారు.

# షర్మిల మాడగడ్డ పర్యటన విజయవంతం చేయండి

- ఎన్ఆర్ఈజీఎస్ పరిరక్షణ యాత్ర.
- ఏపీ ఆదివాసి వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 16.** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మాడగడ పర్యటనకు వస్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని ఏపీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ వెంగడ నీలకంఠం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో 5 యేలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవన మనుగడలను మెరుగుపరిచేందుకు 2006 ఫిబ్రవరి 2న ఉపాధి హామీ పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. అప్పట్లో భారత ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభించారన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం తొలగించే క్రమంలో వి బి జి రాంజీ అనే కొత్త చట్టం తీసుకువచ్చిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద గతేడాది రాష్ట్రంలో కోటి మంది లబ్ధి పొందితే నేడు బిజెపి ప్రభుత్వం 20 లక్షల ఉపాధి హామీ కార్డులన్ని తొలగించిందన్నారు. ఇవే కాకుండా గతంలో 100శాతం నిధులు కేంద్రం మంజూరు చేసేదని, నేడు కొత్త చట్టంలో 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని జగన్, చంద్రబాబు ప్రభుత్వాలు అప్పుల్లోకి నెట్టిందని, అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని కొత్త చట్టం ద్వారా నష్టపోతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైస్ షర్మిల రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర చేపడుతున్నారన్నారు. 17వ తేదీన అరకు వెల్లి నియోజకవర్గం లో మాడగడ్డ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ యాత్రలో గిరిజన ప్రాంత ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వెంగడ జగన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున, నాయకులు కిముడు రమేష్, ప్రసాద్, బలరాం, విజయ్ కుమార్ ఆనంద్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కేజీహెచ్‌లో కీమోథెరపీ శిక్షణ

- జిల్లాల్లోనే క్యాన్సర్ చికిత్స అందించే దిశగా చర్యలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్‌లోని ఎన్‌సీడీ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోనే క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి తీసుకురావ డానికి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహె చ్)లోని మెడికల్ ఆంకాలజీ విభాగంలో కీమోథె రపీ చికిత్స విధానంపై 15 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో అనకాపల్లి, పార్వతీపురం, పాడేరు, నర్సీపట్నం, రాజాం, చింతపల్లి, అరకు మరియు పాలకొండ ప్రాంతాల ఆసుపత్రుల నుంచి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 8 మంది మెడికల్ ఆఫీస ర్లు, 11 మంది స్టాఫ్ నర్సులు, 5 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 6 మంది ఫార్మసిస్టులు శిక్షణ పొందారు. కేజీహెచ్ మెడికల్ ఆంకాలజీ విభా గాధిపతి డాక్టర్ కె. శిల్ప ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా చిన్న స్థాయి క్యాన్సర్ కేసులకు సంబంధించిన కీమో థెరపీ చికిత్సలను జిల్లా మరియు ఏరియా ఆసు పత్రుల్లోనే అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీంతో క్యాన్సర్ రోగులు పెద్ద ఆసు పత్రులకు రావాల్సిన అవసరం తగ్గి, తమ ప్రాం తాల్లోనే వైద్య సేవలు పొందగలుగుతారని వైద్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి అభినందించారు.

## అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- ఇద్దరు నిందితులపై 'పిట్ ఎన్‌డీపీఎస్' చట్టం ప్రయోగం
- విశాఖ సెంట్రల్ జైలుకు తరలింపు



**అనకాపల్లి (చీడికాడ), పెన్ పవర్, మార్చి 16 :**

అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు వరుసగా గంజాయి కేసుల్లో పాల్గొంటున్న ఇద్దరు నిందితులపై పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చీడికాడ మండలంలోని బైలపూడి గ్రామానికి చెందిన విస్సరపు లింగేశ్వరరావు (23) మరియు గుమ్మిడి నిరంజన్ (నాయుడు) (27) అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలలో తరచూ పాల్గొంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిపై ఇప్పటికే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నాయి. విస్సరపు లింగేశ్వరరావుపై కశింకోట, నర్సీపట్నం టౌన్ మరియు చీడికాడ పోలీస్ స్టేషన్లలో మూడు వేర్వేరు గంజాయి కేసులు నమోదయ్యాయి.

వరుసగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో.ఆర్టి.నెం.20 ఉత్తర్వుల ప్రకారం అతనిపై పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం అమలు చేశారు. గుమ్మిడి నిరంజన్ పై చీడికాడతో పాటు తిరుపతి జిల్లా యెర్పేడు మరియు తూర్పుగోదావరి జిల్లా సీతానగరం పోలీస్ స్టేషన్లలో గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి. అతనిపై ప్రభుత్వం జారీ చేసిన జీవో.ఆర్టి.నెం.1621 ప్రకారం పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగించారు. కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ మరియు చీడికాడ ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి పటిష్ట భద్రత మధ్య విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాలు చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అలవాటు నేరస్తులపై సాధారణ కేసులతో పాటు పిట్ ఎన్‌డీపీఎస్ వంటి కఠిన చట్టాలు ప్రయోగించడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు.

## పదో తరగతి పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు







అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 16 :** జిల్లాలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయేందుకు, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ప్రజలు గుంపులుగా గుమికూడడాన్ని పూర్తిగా నిషేధించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనధికార వ్యక్తులు సంచరించకుండా పోలీసులు కఠినంగా నిఘా ఉంచుతున్నారు.


పరీక్షలు సజావుగా సాగేందుకు ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. కేంద్రాల పరిసరాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహిస్తూ ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు ఉంటే వెంటనే గుర్తించేలా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లకుండా కఠిన తనిఖీలు (ఫ్రిస్కింగ్) చేస్తున్నారు.

పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ మరియు ప్రింటింగ్ సెంటర్లను తాత్కాలికంగా మూసివేయించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొని కేంద్రాల వద్ద రాకపోకలను క్రమబద్ధీకరించారు.

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నాయి. పరీక్షలు ముగిసిన తర్వాత ప్రశ్నపత్రాలు మరియు సమాధాన పత్రాలను నిర్ణీత కేంద్రాలకు భద్రంగా తరలించేందుకు ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షా సిబ్బంది తప్ప ఇతరులు ఎవరూ పరీక్షా కేంద్రాల వద్దకు రాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోంది. పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి రోజూ ఇదే తరహా భద్రతా ఏర్పాట్లు కొనసాగుతాయని జిల్లా పోలీస్ కార్యాలయం వెల్లడించింది.

## బెహరా కాలేజీలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు






**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 16 :** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ వ్యవహార శైలిలో మార్పులు చేసుకుంటూ, క్రమశిక్షణతో ముందుకు సాగితే సమాజంలో గౌరవ మర్యాదలు పొందడంతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు మెరుగుపడతాయని తెలంగాణకు చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, కార్పొరేట్ ట్రైనర్ మరియు కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పెందుర్తి మండలం, 88 వ వార్డు, నరవ బెహరా విద్యాసంస్థల సెక్రటరీ డా.బెహరా చైతన్య ఆదేశాల మేరకు కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు "వ్యక్తిత్వ వికాసం"పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంపా నాగేశ్వరరావు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు ముఖ్యాంశాలను వివరించారు.

విద్యార్థులు ముందుగా క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యక్తి క్రమశిక్షణ, నడవడికను చూసే సమాజం అతన్ని పెంచిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు గౌరవం ఇస్తుందని తెలిపారు. కేవలం చదువుపైనే దృష్టి పెట్టకుండా వివిధ రంగాలకు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా విద్యార్థులు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ధైర్యంగా నిలబడగలరని ఆయన చెప్పారు.

కార్యక్రమం ముగిసిన అనంతరం కళాశాల సిబ్బంది గంపా నాగేశ్వరరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధితో లక్షణాలతో వ్యక్తి ఆకస్మిక మృతి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 16.** మూర్ఛ వ్యాధి లక్షణాలతో మారే అప్పారావు అనే వ్యక్తి సోమవారం మరణించారు. ఈ సంఘటనకు సంబంధించిన స్థానికులు అందించిన వివరాలు ప్రకారం పాడేరు నుండి మంప గ్రామానికి బయలుదేరిన ఆర్టీసీ బస్సు చింతపల్లి సాయంత్రం 5:45 నిమిషాలకు చేరుకుంది. కొయ్యూరు మండలం శరబన్నపాలెం గ్రామానికి చెందిన మారే అప్పారావు తన స్వగ్రామమైన శరభన్నపాలెం చేరుకోవడానికి బస్సు ఎక్కారు. ఇంతలోనే మూర్ఛ వ్యాధి లక్షణాలు కనిపించడంతో కండక్టర్ మరియు తోటి ప్రయాణికులు క్రిందకు దింపి ఫ్లాట్ ఫారం లో ఉంచారు. దిగిన వెంటనే చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ లోనే ఆయన తుది శ్వాస విడిచినట్లు తెలిపారు. మూర్ఛ వ్యాధ, గుండెపోటు వచ్చి మరణించారా అనేది స్పష్టంగా తెలియ రాలేదు.

## 66 వార్డ్ అభివృద్ధి కై పలు శంకుస్థాపన చేసిన పల్లా



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 16** జీవీఎంసీ 66వార్డ్ లో అభివృద్ధి కార్యక్రమం,లో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఎదురు ఉన్న బీటీ రోడ్డు, అజిమాబాద్ ప్రాంతంలో పలు రోడ్లకి, కల్వర్టుకి ఒక కోటి ఇరవై నాలుగు లక్షల రూపాయలతో పనులకి శంకుస్థాపన చేశారు . రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించారు , కూటమి ప్రభుత్వం వచ్చి 20 నెలలలో మొత్తంగా గాజువాక నియోజవర్గం లో 240 కోట్ల రూపాయలతో ఎంతో బాధ్యతతో,వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని , 20 నెలల్లో66 వార్డుల్లో కోట్ల రూపాయలతో కూడుకున్న అభివృద్ధిని చేసి పెట్టామని , కొన్ని పనులు మిగిలి ఉన్నాయి ఇవి కూడా పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పాడైపోయిన ప్రతి రోడ్డుని అభివృద్ధి చేసి చూపెడతామని ఈ కూటమి ప్రభుత్వం భద్రత, బాధ్యత, సంక్షేమం,అభివృద్ధి యువత భవిష్యత్తు, మొత్తం కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుం దని , అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనీయుడని పల్లా కితాబునిచ్చారు .

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 49 ఫిర్యాదుల స్వీకరణ





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 16 :** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మొత్తం 49 ఫిర్యాదులను స్వీకరించారు.

స్వీకరించిన ఫిర్యాదుల్లో భూ తగాదాలకు సంబంధించినవి 26, కుటుంబ కలహాలు 2, మోసపూరిత వ్యవహారాలు 2 కాగా, ఇతర విభాగాలకు చెందినవి 19 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని, 7 రోజుల్లో విచారణ పూర్తిచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం





- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ
- రెగ్యులర్ ప్రైవేటు విద్యార్థులు 29,042 కాగా
- పరీక్షలకు హాజరైన విద్యార్థులు 28,955,
- జిల్లా స్థాయి పది పరీక్షల పరిశీలకులు దేవానంద రెడ్డి
- పరీక్షా కేంద్రాలు తెలియని విద్యార్థునులను వారి పరీక్షా కేంద్రాలకు తరలించిన పోలీస్ రక్షక వాహనం
- పరీక్ష కేంద్రాల ప్రాంతంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించి బందోబస్తు ఏర్పాటుచేసిన ఆరిలోవ పోలీస్ సీఐ హెచ్ మల్లేశ్వరరావు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 16:** నగరంలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు.పది పరీక్షలకు ఎటువంటి అంతరాయం అవరోదాలు కలగకుండా విద్యాశాఖ అధికారులు తగు జాగ్రత్తలు పాటించారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహించడంతో అధికారులు తగు జాగ్రత్తలు పాటించారు.తోటగరువు జిల్లా పరిషత్ హై స్కూల్లో న కొందరు విద్యార్థులు, విద్యార్థునులు వారి పరీక్ష కేంద్రాలు తెలియక, గుర్తించకపోవడంతో వారిని గుర్తించిన ఎంఇఓ వారిని ఆరిలోవ పోలీస్ రక్షక వాహనం లో సమీప పరీక్ష కేంద్రాలకు తరలించారు. దివ్యాంగుల విద్యార్థులకు పరీక్ష రాసేందుకు సహాయకులను ఏర్పాటు చేశారు. పరీక్ష రాసేందుకు సిద్ధపడిన విద్యార్థులు పలు ఆలయాలలో పూజలు,దైవ దర్శనాలు అనంతరం పరీక్ష కేంద్రాలకు తరలి వెళ్లారు వారి వెంట వారి తల్లిదండ్రులు ఉండి వారిని పరీక్ష కేంద్రాలకు పంపించారు.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 లో భాగంగా రెగ్యులర్ మరియు ప్రైవేటు విద్యార్థులు 29,042 కాగా పరీక్షలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు 28,955. పది పరీక్షల పర్యవేక్షకులు దేవానంద్ రెడ్డి, కేంద్రాలలో పర్యటించి పర్యవేక్షించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 45 పరీక్షా కేంద్రాలలో తనిఖీ నిర్వహించారు, ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని మరియు పరీక్ష ప్రశాంత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి ఓ ప్రకటనలో తెలియజేశారు. సార్వత్రిక విద్యాపీఠం వారిచే నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 గాను హాలో 11 పరీక్ష కేంద్రాలలో మొత్తం 575 మంది విద్యార్థులు పరీక్షలకు రాయుటకు గాను కేటాయించుగా 480 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్టు అధికారులు తెలియజేశారు





## ఘనంగా గోపాలపట్నం కళాసేవ పీఠం 10వ వార్షికోత్సవం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 16 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నంలోని కుమారి కళ్యాణ మండపంలో కళాసేవ పీఠం 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకుడు, బెహరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బెహరా భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న కళాసేవ పీఠం వంటి సంస్థలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. పదిమంది సభ్యులతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు వంద మందికి పైగా సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్నా గుర్తింపు లేని కళాకారులను వెలికితీసి సమాజానికి పరిచయం చేయడంలో కళాసేవ పీఠం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. లాభాపేక్ష లేకుండా కళాకారులను ప్రోత్సహించడం ద్వారా వారికి మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కళాసేవ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు మరియు కళలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. గౌరవాధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ నేటి యువత పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో మన సంస్కృతి, సాంప్రదాయాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందన్నారు.


అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు కళా సంస్థల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు కళాసేవ పీఠం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలబాలికల్లో మన సంస్కృతి, కళల పట్ల ఆసక్తి పెంచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు ఈ సంస్థ ఎలాంటి ఆర్థిక సహాయం స్వీకరించకుండా సభ్యుల సహకారంతోనే పది సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాసేవ పీఠం సామాజిక చైతన్య కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, మొక్కల పంపిణీ, నిషేధిత ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కొంత నూకరాజేశ్వరరావు గోపాలపట్నంలో కళా కార్యక్రమాలు నిర్వహించేందుకు సరైన భవనం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు స్పందించి కళా భవనం నిర్మిస్తే కళాకారులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.వి. శ్రీనివాస్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, భాస్కర్ పాణిగ్రహి, కంపర కోటేశ్వరరావు, కే.ఎస్.ఆర్. కిషోర్, ముదపాక శివ సత్యనారాయణ, బి. రమేష్, చింత దుర్గా మల్లేశ్వర ప్రసాద్, ఏ. విశ్వేశ్వరరావు, ఎన్. మల్లికా చౌదరి, కంపర రాజ్యలక్ష్మి, ఏ. శోభారాణి, కె. వెంకట నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీఠం సభ్యులను ముఖ్య అతిథులు బెహరా భాస్కరరావు, జియాని శ్రీధర్ చేతుల మీదుగా మెమొంటోలు మరియు శాలువాలతో సత్కరించారు.

## బడా బాబుల కోడిపందాలు ఆట 7. 50 లక్షల సీజు




**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 16 :**మండలంలోని రేవుడి పంచాయితీ పరిధిలో ఉన్న రెడ్డివారి కల్లాల వద్ద బడా బాబులు కోడిపందాల ఆటలో అర్ధరాత్రి సమయంలో ఏడున్నర లక్షలు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి చీజ్ చేశారు. ఈ బడా బాబుల కోడిపం దాల ఆటలు ప్రతిరోజు కొనసాగుతున్నా యని. కమిషనర్ కార్యాలయానికి ఎవరో గుర్తు తెలి యని వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు సిఐ భాస్కర్ రవు. ఎస్సై హరీష్ వారి బృందంతో ఆదివారం అర్ధరాత్రి సమయంలో కేఎస్ఎన్ రాజు పందెం కోళ్ళు ఫారం లో జరుగుతున్న కోడిపందాల నిర్వహణ భారీగా జరుగుతున్న సమయంలో పోలీసులు ఒక్కసారిగా దాడి చేసి కొంతమంది పట్టు పడ్డారు ఈ ఆటలో 150 మంది పాల్గొని కొంతమంది పరారయి 73 మంది పోలీసులకు చిక్కారు. ఈ ఆటలో 8 పందెం కోళ్ళు 8 కార్లు మూడు బైకులు 7 లక్షల 56 వేల ఆరు వందలు నగదును పోలీసులు సీట్ చేశారు. వీటితోపాటు ఎల్ఈడి లైట్లు ఐదు.39 సెల్ ఫోన్లు సీజ్ చేశా రు. ఇక్కడ చీజ్ చేసిన అన్నింటిని పద్మనాభం పోలీస్ సిఐ శ్రీధర్ కు అప్పగించారు కేసు నమో దు చేసి దర్యాప్తు జరుగుతుందని ఆయన సోమవారం తెలిపారు.

## మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజుని పరామర్శించిన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



**పెన్ పవర్, కురుపాం(పాలకొండ). మార్చి 16 :** మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజుని పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పరామర్శించారు. వయసు రీత్యా సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ విశాఖపట్నంలో నారాయణ మెడిసిటీ మల్టీస్పెషల్ ఆసుపత్రిలో చికిత్స పొందున్న ఆయనను పరామర్శ చేసి కాసేపు ముచ్చటించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయాలలో నూతన తరానికి మీలాంటి వారు ఆదర్శమని, మీ విలువైన సూచనలు ద్వారా ప్రజలకు మరింత సేవ చేసేందుకు కూటమి ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉన్నామని, మీరు త్వరగా పూర్తి ఆరోగ్యంగా కోలుకుని మమ్మల్ని ముందుండి నడిపించాలని ఆయనను కోరారు.

## జనావాసాల మధ్య బాణసంచా అక్రమ నిల్వపై ఎమ్మెల్యే గణబాబు ఆగ్రహం





ఘటన స్థలాన్ని పరిశీలించిన బాధితులకు పరామర్శ ఎమ్మెల్యే

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 16 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని 89వ వార్డు ఆదర్శనగర్‌లో నిన్న రాత్రి జరిగిన భారీ పేలుడు ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గణబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన ప్రమాద స్థలాన్ని స్వయంగా పరిశీలించి, ఘటన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేలుడు వల్ల గాయపడిన బాధితులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు.

**అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచా వల్లే ప్రమాదం..**

ప్రాథమిక సమాచారం ప్రకారం, జనావాసాల మధ్య ఉన్న ఒక భవనంలోని పై అంతస్తులో నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా నిల్వ ఉంచడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు అధికారులు తెలిపారు. అద్దెకు తీసుకున్న గదిలో పెద్ద మొత్తంలో బాణసంచాను నిల్వ చేయడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి, భవనం తీవ్రంగా దెబ్బతిన్నది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు కూడా గణనీయమైన నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

**నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు..**

ఈ ఘటనపై ఎమ్మెల్యే గణబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పోలీసులు కొన్ని ప్రాంతాల్లో అక్రమ బాణసంచా నిల్వలను తొలగించినప్పటికీ, కొందరు రహస్యంగా వేరే ప్రదేశాల్లో నిల్వ ఉంచడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు మళ్లీ చోటుచేసుకోకుండా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. తమ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా బాణసంచా లేదా ఇతర ప్రమాదకర పదార్థాలు నిల్వ ఉంచినట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

**బాధితులకు ప్రభుత్వం నుంచి సహాయం..**


పేలుడు ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే పేలుడు వల్ల నష్టపోయిన ఇళ్లను, ఆస్తులను అంచనా వేసి బాధితులకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అధికారులకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశం..**

నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమంగా నిల్వ ఉంచుతున్న బాణసంచా వంటి ప్రమాదకర పదార్థాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కూడా ఎమ్మెల్యే గణబాబు అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొనం

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, జోనల్ కమిషనర్ హేమావతి, సీఐ సన్యాసి నాయుడు, క్లూస్ టీమ్ సభ్యులు, పోలీసు, ఫైర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కార్పొరేటర్ దాడి రమేష్, బొడ్డేటి విజయ్, స్థానిక నాయకులు, అధికారులు మరియు వార్డు ప్రతినిధులు హాజరయ్యారు.



## కేజీహెచ్‌లో ఆధునిక పరికరాల ఏర్పాటుకు చర్యలు



హార్ట్ లంగ్ మెషిన్, టెంపరేచర్ కంట్రోలర్ పరిశీలన

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16 :**విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో అత్యాధునిక వైద్య సేవలను మరింత మెరుగుపరచేందుకు ఆసుపత్రి అధికారులు చర్యలు చేపట్టారు. సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమం ద్వారా బ్యాంక్ ప్రతినిధులు సమకూ ర్చనున్న హార్ట్ లంగ్ మెషిన్ మరియు టెంపరేచ ర్ కంట్రోలర్ పరికరాల ఏర్పాటుకు సంబంధించి ఆసుపత్రి పరిసరాలను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా కేజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ జి. వాణి, అడిషనల్ సూపరింటెం డెంట్ డాక్టర్ వి.వి. రమణ, హాస్పిటల్ అడ్మిని స్ట్రేటర్ డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ తదితరులు సంబంధిత విభాగాల్లో ఏర్పాట్లను సమీక్షించా రు. పరికరాల ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.అలాగే కేజీహెచ్‌లో ఏర్పాటు చేయనున్న సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ కింద త్వరలో ప్రారంభించనున్న సికిల్ సెల్ అనీమి యా చికిత్స కేంద్రం కోసం ప్రత్యేక భవనం నిర్మా ణం చేపట్టే అవకాశాలను కూడా అధికారులు పరిశీలించారు.ఇటీవల జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ నాయక్, కుటుంబ సంక్షేమ శాఖ కమి షనర్ కార్యాలయం నుంచి వచ్చి ఆసుప త్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన సూచనల మేరకు అవసరమైన మార్పులు, ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## వైభవంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాఖ పశ్చిమలో ఎమ్మెల్యే గణబాబు ఘన నివాళులు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 16 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ తెలుగు జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని అన్నారు. 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలుగు ప్రజల కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహానుభావుడని గుర్తుచేశారు. ఆయన చూపిన పట్టుదల, త్యాగఫలితంగానే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్ర గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 56 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తెలుగు ప్రజలకు గర్వకారణమని ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. ఈ విగ్రహం తెలుగు వారి ఆత్మగౌరవానికి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, ఏపిడి చిరంజీవి, కార్పొరేటర్ దాడి రమేష్, కళింగవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com